

22 ఆదివారం నవంబర్ 2026 పేజీలు 15

కేటీఆర్ ట్వీట్‌పై మంత్రి అడ్లూరి

ఘాటు కౌంటర్

ప్రభుత్వ ఖర్చులపై అవగాహన లేదా? అంటూ ప్రశ్న



ధర్మారం, నవంబర్ 21

(ప్రజా జ్యోతి న్యూస్):

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ట్వీట్‌పై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. ప్రజలు కట్టిన పన్నులు మంత్రుల ఖర్చులకు, ఢిల్లీ ముడుపులకు సరిపోతున్నాయని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనమని మంత్రి విమర్శించారు.రెండుసార్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్‌కు ప్రభుత్వ కార్యక్రమాలకు అధికారులు ఖర్చులు ఎలా చేస్తారో తెలియదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అధికారులు ఖర్చులు చేస్తారని మంత్రి స్పష్టం చేశారు. మరో రెండేళ్ల తర్వాత బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కేటీఆర్ పగటి కలలు కంటున్నారని వ్యాఖ్యానించారు.మూడేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న కేటీఆర్ ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడలేదని మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని కేటీఆర్, హరీశ్ రావు కోట్ల రూపాయలు సంపాదించారంటూ వస్తున్న ఆరోపణలకు ముందుగా సమాధానం చెప్పాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు.

మైనారిటీ యువతకు ఉచిత

నైపుణ్యాభివృద్ధి శిక్షణ.

ఆరు కోర్సుల్లో శిక్షణతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు -- దరఖాస్తులకు ఈ నెల 24 చివరి తేదీ.

జగిత్యాల, నవంబర్ 21, ప్రజాజ్యోతి.

మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ (ం+మీజ&జజజ), హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె.వై. ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన, పార్సీ, బౌద్ధ మతాలకు చెందిన అర్హులైన అభ్యర్థులు ఈ శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ...మిగతా 2 లో...

- లక్ష మందికి పైగా జనంతో మహా పాదయాత్రకు భారీ ఏర్పాట్లు
- కరీంనగర్‌ను కాషాయమయం చేసేందుకు బీజేపీ శ్రేణుల కార్యాచరణ
- వెయ్యికి పైగా బస్సులు, 500 మినీ బస్సులు, 2 వేల ఆటోలతో రవాణా ఏర్పాట్లు
- నేతలకు దిశానిర్దేశం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

చరిత్రలో నిలిచిపోయేలా నితిన్ నబిన్ మహాపాదయాత్ర



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

“బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఈ నెల 23న కరీం నగర్‌లో నిర్వహించనున్న మహా పాదయాత్రను చరిత్రలో నిలిచి పోయేలా విజయవంతం చేసేం దుకు పార్టీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ పాద యాత్రకు లక్ష మందికి పైగా ప్రజలు, కార్యకర్తలను సమీక రించాలని లక్ష్యంగా పెట్టు కున్నాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు.”

పిల్లలకు ఫోన్ చూపిస్తూ అన్నం తినిపిస్తున్నారా?

- తల్లిదండ్రులకు వైద్యుల సూచనలు!

కొనరావుపేట, నవంబర్.21(ప్రజాజ్యోతి)

ప్రస్తుత ఆధునిక కాలంలో చిన్నపిల్లలకు అన్నం తినిపించాలంటే చేతిలో సెల్‌ఫోన్ పెట్టడం, అందులో కార్టూన్లు, వీడియోలు చూపించడం చాలామంది తల్లిదండ్రులకు అలవాటుగా మారింది. పిల్లలు అన్నం తినడం లేదనే కారణంతో ఫోన్‌లో వీడియోలు చూపిస్తూ ఆహారం తినిపిస్తున్నారు. అయితే ఈ అలవాటు పిల్లల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ...మిగతా 2 లో...

అలవాటుగా మారితే పిల్లల ఆరోగ్యంపై ప్రభావం..





అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పించేందుకు ఇదే చివరి అవకాశం.

- జగిత్యాల జిల్లాలో 74,738 మంది ఓటర్లుఖానణ జాబితాలో నమోదు.
- ఎన్యూమరేషన్ ఫారంతో పాటు సంబంధిత అనెక్షర్ సమర్పించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి.

జగిత్యాల, నవంబర్ 21, ప్రజాజ్యోతి.

అర్హులైన ప్రతి ఓటరుకు ఓటర్ల జాబితాలో చోటు కల్పించేందుకు ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. ...మిగతా 2 లో...

చరిత్రలో నిలిచిపోయేలా నితిన్ నబిన్ మహాపాదయాత్ర

మొదటిపేజీ తరువాయి

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం.. అరాచకాన్ని అంతం చేద్దాం' అనే నినాదంతో నిర్వహించనున్న ఈ మహా పాదయాత్ర కరీంనగర్ గాంధీ విగ్రహం నుంచి ప్రారంభమై వైశ్యా భవన్, టవర్ సర్కిల్, గంజ్, గడియారం సర్కిల్, శాస్త్రీరోడ్, భారత్ టాకీస్ మీదుగా కమాన్ చౌరస్తా వరకు కొనసాగనుంది. సుమారు రెండున్నర కిలోమీటర్లకు పైగా సాగే ఈ పాదయాత్రలో నితిన్ నబీన్ పాల్గొననుండగా, వైశ్యా భవన్ వద్ద ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.పాదయాత్ర ఏర్పాట్లలో భాగంగా బీజేపీ రాష్ట్ర సహ సంఘటన కార్యదర్శి దశరథ్, జిల్లా ఇన్‌చార్జి బండారి శాంతికుమార్, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం తదితరులతో కలిసి బండి సంజయ్ పాదయాత్ర మార్గాన్ని పరిశీలించారు. వైశ్యా భవన్ వద్ద వేదిక, ఇతర ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం పోలీసు ఉన్నతాధికారులతో సమావేశమై ట్రాఫిక్, పార్కింగ్, భద్రత, జనసందోహ నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు.

రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి

పాదయాత్రకు వివిధ జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉండటంతో రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే వెయ్యికి పైగా బస్సులు, 500 మినీ బస్సులు, వ్యాన్లు, 2 వేల ఆటోలతో పాటు పెద్ద సంఖ్యలో కార్లను సమకూర్చుకుంటున్నారు. వచ్చే వాహనాలకు పార్కింగ్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ సూచించారు. ప్రజలకు భోజనం, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని పార్టీ నేతలకు ఆదేశించారు.

మండలాల వారీగా జన సమీకరణ

నగరంలోని కొండా సత్యలక్ష్మి గార్డెన్‌లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండల అధ్యక్షులు, ఇన్‌చార్జీలతో బండి సంజయ్ సమావేశమయ్యారు. గ్రామాలు, మండలాల వారీగా



ఎంతమంది తరలివస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల నేతలతోనూ ప్రత్యేకంగా సమావేశమై జన సమీకరణ, రవాణా, ప్రచార ఏర్పాట్లపై సమీక్షించారు. ఫ్లెక్సీలు, హోర్డింగులు, కాషాయ జెండాలతో నగరాన్ని కాషాయమయం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర సహ సంఘటన కార్యదర్శి దశరథ్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో అమిత్ షా పర్యటన విజయవంతమైన నేపథ్యంలో, కరీంనగర్‌లో నితిన్ నబీన్ మహా పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీకి రాజకీయ సమాధి కట్టేందుకు సిద్ధమవుతున్నామని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.బండి సంజయ్ మాట్లాడుతూ నితిన్ నబీన్ పర్యటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యేలా విజయవంతం చేయాలని కోరారు. వందేమాతరం, భారత్ మాతాకీ జై నినాదాలతో కరీంనగర్ దద్దరిల్లాలని, గాంధీ విగ్రహం వద్ద ప్రారంభమయ్యే పాదయాత్రలో చివరి వరకు నితిన్ నబీన్‌తో కలిసి ప్రతి ఒక్కరూ అడుగులో అడుగు వేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, రెడ్డబోయిన గోపీ, సంజీవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బోయినిపల్లి ప్రవీణ్ రావు, బొమ్మ జయశ్రీ, గంగాడి కృష్ణారెడ్డి, బాస సత్యనారాయణ, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ యువతకు ఉచిత
నైపుణ్యాభివృద్ధి శిక్షణ.

మొదటిపేజీ తరువాయి

మొత్తం ఆరు విభాగాల్లో శిక్షణ అందించనున్నట్లు వివరించారు. ఎలక్ట్రిక్ వెహికల్ (EV) నైపుణ్యాభివృద్ధి శిక్షణ, సైబర్ సెక్యూరిటీ (SOC, DFIR) బాలికలకు ప్రత్యేక కోర్సు, సైబర్ సెక్యూరిటీ జనరల్ కేటగిరీ, ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానం, సాఫ్ట్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం, ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు డేటా అనలిటిక్స్, మెడికల్ కోడింగ్ అండ్ బిల్లింగ్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.ప్రతి కోర్సులో 60 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు https://www.tgmscccc.com/ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్‌కు నవంబర్ 24, 2026 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. పరిమిత సీట్లు ఉన్నందున అర్హులైన వారు చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాల కోసం 040-23236112, 9059050062 ఫోన్ నంబర్లలో లేదా directormsccctelangana@gmail.com ఈమెయిల్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్, శ్రీ బాలాజీ ఎన్‌క్లేవ్, ఇంటర్మీడియట్ బోర్డు వెనుక ఉన్న ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రాంగణం, హీవీ క్యాంపస్‌లోని తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ కార్యాలయంలో అన్ని పనిదినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివరాలు పొందవచ్చని పేర్కొన్నారు.జగిత్యాల జిల్లాలోని అర్హులైన మైనారిటీ విద్యార్థులు, నిరుద్యోగ యువత ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె.వై. ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

పిల్లలకు ఫోన్ చూపిస్తూ అన్నం తినిపిస్తున్నారా?

మొదటిపేజీ తరువాయి

ఆహారంపై దృష్టి తగ్గితే ఇబ్బందులే!

పిల్లలు ఫోన్ చూస్తూ ఆహారం తీసుకోవడం వల్ల తాము ఎంత తింటున్నామనే విషయంపై అవగాహన తగ్గుతుంది. ఆహారాన్ని సరిగ్గా నమలకుండా మింగడం వల్ల జీర్ణక్రియకు సంబంధించిన సమస్యలు తలెత్తవచ్చు. అలాగే కడుపు నిండిన సంకేతాలను గుర్తించలేక అవసరానికి మించి ఆహారం తీసుకునే ప్రమాదం ఉంది. దీంతో కొందరు పిల్లల్లో అధిక బరువు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.మరోవైపు ఆహారం రుచి, వాసన, ఆకలి వంటి సహజ అనుభూతులపై పిల్లల దృష్టి తగ్గుతుంది. భోజనం చేసే సమయంలో నిరంతరం స్క్రీన్ చూడటం వల్ల కళ్లపై ఒత్తిడి పెరగడంతో పాటు పిల్లల దృష్టి, ప్రవర్తనపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.



తల్లిదండ్రులు పాటించాల్సిన జాగ్రత్తలు

పిల్లలకు భోజనం పెట్టే సమయంలో సెల్‌ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంచాలి. వారితో సరదాగా మాట్లాడుతూ, మంచి మంచి కథలు చెబుతూ ఆహారం తినిపించాలి. తినే ఆహారంలోని పోషకాలు, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను పిల్లలకు అర్థమయ్యేలా వివరించాలి. తల్లిదండ్రులు సైతం భోజనం చేసే సమయంలో ఫోన్లు పక్కన పెట్టి పిల్లలతో కలిసి భోజనం చేయాలి.

కుటుంబంతో కలిసి భోజనం చేయడం ఎంతో మేలు

రోజులో కనీసం ఒక పూటైనా కుటుంబ సభ్యులంతా కలిసి భోజనం చేసే అలవాటు చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. దీనివల్ల పిల్లల్లో ఆహారంపై ఆసక్తి పెరగడంతో పాటు కుటుంబ సభ్యులతో సంభాషించే అవకాశం లభిస్తుంది. చిన్నతనం నుంచే మంచి ఆహారపు అలవాట్లు నేర్పించడం ద్వారా భవిష్యత్తులో ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాది వేయవచ్చని చెబుతున్నారు.పిల్లలకు ఫోన్ చూపిస్తూ అన్నం తినిపించడం తాత్కాలికంగా సులభంగా అనిపించినప్పటికీ, అది నిత్య అలవాటుగా మారకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు మొబైల్ ఫోన్ల కంటే తల్లిదండ్రుల సమయం, ప్రేమ, శ్రద్ధ ఎంతో అవసరం.

అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పించేందుకు ఇదే చివరి అవకాశం.

మొదటిపేజీ తరువాయి

శనివారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ASDD (గైర్హాజరు, నివాస మార్పిడి, మరణించిన, నకిలీ ఓటర్లు) జాబితాలో నమోదైన ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంతో పాటు సంబంధిత అనెక్సర్‌ను సమర్పించాలని సూచించారు. నివాసం మార్చుకోని ఓటర్లు అనెక్సర్ 'బి'ను, రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మార్చుకున్న ఓటర్లు అనెక్సర్ 'సి'ను సమర్పించాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్ల జాబితాలో చేర్చేందుకు ఇదే చివరి అవకాశమని పేర్కొన్నారు. జగిత్యాల కలెక్టరేట్ నుంచి పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులైన ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో మొత్తం 74,738 మంది ఓటర్లు ASDD జాబితాలో నమోదయ్యారని తెలిపారు. వీరిలో ఎక్కువ మంది పట్టణ ప్రాంతాలకు చెందినవారు కావడంతో ఆయా ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని సీఈఓ సూచించినట్లు వెల్లడించారు.ASDD జాబితాలో పేర్లు ఉన్న ఓటర్లు సంబంధిత పత్రాలను సమర్పించి ఓటర్ల జాబితాలో తమ పేర్లను నిర్ధారించుకోవాలని సూచించారు. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేందుకు ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ పోరాట స్ఫూర్తిని చాటుకోవాలి

దీక్షా దివస్ మహాసభను విజయవంతం చేయాలి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట నవంబర్21(ప్రజాజ్యోతి)

ఇల్లంతకుంట: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ నెల 29న కరీంనగర్ అల్గునూర్ చౌరస్తా సమీపంలో నిర్వహించనున్న దీక్షా దివస్ స్ఫూర్తి మహాసభను విజయవంతం చేయాలని మనకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు.శనివారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి రసమయి బాలకిషన్ హాజరై మాట్లాడారు. ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివస్ మహాసభకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో' అనే నినాదంతో కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక ఘట్టమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర, కేసీఆర్ పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయడమే దీక్షా దివస్ సభ ముఖ్య ఉద్దేశమని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని, రైతుబంధు, రైతుబీమా, నిరంతర విద్యుత్ సరఫరా, యూరియా పంపిణీ వంటి



అంశాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఆశించిన అభివృద్ధి జరగడం లేదని, ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని పేర్కొన్నారు.కేసీఆర్ నాయకత్వంలో మరోసారి ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవంబర్ 29న అలుగునూరుకు భారీగా తరలిరావాలి

దీక్షా దివస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ నాయకుల పిలుపు



ముస్తాబాద్, నవంబర్ 21:(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన అమర నిరాహార దీక్షకు గుర్తుగా నవంబర్ 29న కరీంనగర్ జిల్లా అలుగునూరులో నిర్వహించనున్న దీక్షా దివస్ భారీ బహిరంగ సభను విజయ వంతం చేయాలని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. నవంబర్ 29న అలుగునూరులో నిర్వహించనున్న దీక్షా దివస్ సభకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్య కర్తలు, తెలంగాణ ఉద్యమ అభి మానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కేసీఆర్ చేపట్టిన అమర నిరాహార దీక్ష తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చారిత్రాత్మక ఘట్ట మని, ఆ పోరాటాన్ని స్మరించుకుంటూ దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించుకోవాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు చెవుల మల్లేశం యాదవ్, మాజీ ఉపసర్పంచ్ కొండ శ్రీనివాస్ గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు గూడూరి భరత్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అన్వర్, కోడె శ్రీనివాస్, కంచం నర్సింలు, వెంకటేష్, వార్డు సభ్యుడు రవి తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పెన్షన్లపై తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దు: దొగ్గల భాస్కర్

జమ్మికుంట, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

దళిత బంధు పథకం పొందిన వారికి ఆసరా పెన్షన్లు రద్దయ్యాయని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జమ్మికుంట మండల అధ్యక్షుడు దొగ్గల భాస్కర్ స్పష్టం చేశారు. పెన్షన్ ప్రొసీడింగ్ కాపీలు అందిన వారికే పింఛన్లు వస్తాయన్న ప్రచారం కూడా అవాస్తవమని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్లు అందిస్తుందని తెలిపారు. రాజకీయ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



ఇందిరమ్మ జీవిత బీమా నమోదు చేసుకున్న వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

పేద మధ్యతరగతి కుటుంబములకు జీవిత బీమా భరోసా

అర్హులంతా జీవితబీమా చేసుకోవాలి

వేములవాడ,నవంబర్,21:ప్రజాజ్యోతి.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజాప్రభుత్వం ఎన్నో ప్రతి పేద మధ్య తరగతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తోందని వేములవాడ మున్సి పల్,చైర్మన్, పుల్కం. రాజుఅన్నారు. ఆయన స్వయంగా ఇందిరమ్మ జీవిత బీమాలో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా జీవిత బీమా ఎంతో భరోసానిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో నమోదు చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల భవిష్యత్తుకు భద్రత కల్పించే ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు ఎంతో ఉప యోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి చదరంగం పోటీల్లో జీనియాకు స్వర్ణ పతకం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

పెద్దపల్లి ప్రతినిధి:

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినెద్దపల్లి ప్రతినిధి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి చదరంగం పోటీల్లో రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థిని జీనియా సత్తా చాటింది. అండర్-14 బాలికల విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించింది.జిల్లా స్థాయిలో విజేతగా నిలిచిన జీనియా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ఆమెను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



రైతుల సౌకర్యార్థం రూ.9.55 లక్షలతో 8

టవర్ లైట్ల ఏర్పాటు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిధులతో వెలుగులు

కోనరావుపేట, నవంబర్.21(ప్రజా జ్యోతి)

కోనరావుపేట మండలంలోని రైతులకు రాత్రి వేళల్లో ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రూ.9.55 లక్షల నిధులతో మొత్తం 8 టవర్ లైట్లను ఏర్పాటు చేశారు. వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయించగా, ఆయన ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో టవర్ లైట్లను ఏర్పాటు చేశారు.నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన టవర్ లైట్‌తో పాటు కోనరావుపేట మండల కేంద్రంలో రెండు, మామిడిపెల్లి గ్రామంలో రెండు, వెంకట్రావుపేటలో ఒకటి, వట్టిమల్ల గ్రామంలో ఒకటి, నిజామాబాద్‌లోని మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో రెండు టవర్ లైట్లను ఏర్పాటు చేశారు. మొత్తం ఎనిమిది టవర్ లైట్లను మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ప్రారంభించారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాత్రి సమయాల్లో వచ్చే రైతులు, హమాలీలు, సిబ్బందికి తగిన వెలుతురు లేక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ టవర్ లైట్ల ఏర్పాటు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. రాత్రి వేళల్లో ధాన్యం తూకం, లోడింగ్, అన్‌లోడింగ్ పనులు సులభంగా నిర్వహించేందుకు ఈ లైట్లు దోహదపడతాయని పేర్కొన్నారు.రైతుల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు, పనులను చేపట్టిన వ్యవసాయ మార్కెట్ కమిటీకి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఇలాంటి చర్యలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొలనూరు సింగిల్ విండో చైర్మన్ బొమ్మన భాస్కరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుక సత్యం, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బోయిని దేవరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్, డైరెక్టర్ లు ససాల మల్లారెడ్డి, మందాల లింబయ్య, నాయిని ప్రభాకర్ రెడ్డి,మ్యాకల ప్రభాకర్ రెడ్డి, అజీమ్ పాషా, ఆయా గ్రామాల సర్పంచులు అప్పాల నాగభూషణం, ఖాసిరాం, పన్నాల లక్ష్మారెడ్డి, సింగం శ్రీహరి, గ్రామ శాఖ అధ్యక్షులు ముదం ప్రదీప్, జనార్దన్, వేణు, లంబ రాజు, పల్లె రవీందర్ రెడ్డి, కర్రె శంకర్, ఉపసర్పంచులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, కొలనూరు సింగిల్ విండో డైరెక్టర్లు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌నినో సవాళ్లను అధిగమించేలా

ఆయిల్‌పామ్ తోటల యాజమాన్యం చేపట్టాలి

ముత్తారం గ్రామంలో ఆయిల్‌పామ్ సాగు, పంటల మార్పిడిపై రైతులకు అవగాహన

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 21, ప్రజా జ్యోతి:

ఎల్‌నినో ప్రభావంతో మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆయిల్‌పామ్ తోటల్లో సమర్థవంతమైన నీటి, పోషక యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యాంప్రసాద్ సూచించారు. నీటి లభ్యతను సమర్థంగా వినియోగించుకుంటూ సమతుల్య పోషకాలను అందించడం ద్వారా పంట దిగుబడులపై వాతావరణ ప్రభావాన్ని తగ్గించవచ్చని తెలిపారు.ముత్తారం మండల కేంద్రంలో ఆయిల్‌పామ్ సాగు, ఎల్‌నినో ప్రభావాలు, పంటల మార్పిడిపై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆయిల్‌పామ్ తోటల్లో పుష్పాల అభివృద్ధి, గెలల ఏర్పాటు, అధిక దిగుబడుల సాధనకు నీటి యాజమాన్యం, సమతుల్య ఎరువుల వినియోగం కీలకమని వివరించారు. స్లాషర్లు, స్ప్రెడర్లు, మినీ ట్రాక్టర్లు, బిందు సేద్య పరికరాల కొనుగోలుకు ఉద్యానవన శాఖ ద్వారా రాయితీలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్‌పామ్ తోటల్లో అంతరపంటగా కోకో సాగు చేపట్టి అదనపు ఆదాయం పొందవచ్చని, దీనికి కూడా రాయితీలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.రామగిరి కిల్లా కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకట రమేష్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టాలని, ఒకే రకమైన పంటపై ఆధారపడకుండా వైవిధ్యమైన పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి భూసారాన్ని పెంపొందించుకోవడంతో పాటు చీడపీడల నివారణపై రైతులు దృష్టి సారించాలన్నారు.ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ఆయిల్‌పామ్‌లో ఎరువుల యాజమాన్యం, సమతుల్య పోషకాల వినియోగం, మొక్కల ఆరోగ్యకరమైన పెరుగుదల, అధిక దిగుబడుల సాధనకు అనుసరించాల్సిన శాస్త్రీయ పద్ధతులను వివరించారు.కార్యక్రమంలో రామగుండం ఉద్యానవన అధికారి జ్యోతి, ఉద్యానవన విస్తరణ అధికారి రాజశేఖర్, వ్యవసాయ శాఖ అధికారి అనూష, విస్తరణ అధికారి మనీషా, ఆయిల్‌పామ్ క్షేత్రస్థాయి సిబ్బంది, ముత్తారం గ్రామ సర్పంచ్ రవీందర్‌రావు, పీసీసీస్ చైర్మన్ రాజిరెడ్డి, జగన్‌మోహన్‌రావు, రైతులు పాల్గొన్నారు.



పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి కొత్త హంగులు

ఐటీఐలో వాకింగ్ ట్రాక్.. జెండా చౌరస్తాలో 150 అడుగుల జాతీయ జెండా

రైతులు ఎల్‌నినో ప్రభావాలపై అప్రమత్తంగా ఉండాలి: ప్రభుత్వ విప్ విజయరమణ రావు

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 21, ప్రజా జ్యోతి:

పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా పలు మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల మైదానంలో వాకింగ్ ట్రాక్, లైటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు జెండా చౌరస్తా వద్ద 150 అడుగుల జాతీయ జెండా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ మైదానంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న వాకింగ్ ట్రాక్, లైటింగ్ పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జెండా చౌరస్తా నుంచి మసీదు చౌరస్తా వరకు చేపడుతున్న ప్రధాన రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. జెండా చౌరస్తాలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా తొలగించిన పాత కమాన్ స్థానంలో త్వరలో ఆధునిక హంగులతో నూతన కమాన్ నిర్మిస్తామని తెలిపారు.అనంతరం పెద్దపల్లి మండలం నిట్టూరు, నిమ్మనపల్లి గ్రామాల్లో సింగిల్ విండో, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు, ప్రత్యామ్నాయ పంటలపై ఆలోచన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కమిషనర్, పట్టణ కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఐపీఎస్ విద్యార్థిని

సుల్తానాబాద్, నవంబరు 21: (ప్రజా జ్యోతి)

స్థానిక ఇండియన్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని ఎం. గీతాశ్రీ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 20న సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్-14 బాలికల కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ నెల 22 నుంచి 24 వరకు మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో గీతాశ్రీ పాల్గొననున్నారు. విద్యార్థిని ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు. రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రిని కలిసిన ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు...

ఎల్లారెడ్డిపేట నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం హైదరాబాదులో మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా దుమాల గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు ఎల్లమ్మ తల్లి ఆలయం పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖలో నిధులు వచ్చే విధంగా సహకరించాలని కోరారు మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు జిరాంజి ఉపాధి హామీ పథకంలో పనులను మంజూరు చేయాలని కోరారు సింగసముద్రం నీటి విడుదలకు జిల్లా కలెక్టర్ తో మాట్లాడాలని కోరారు మంత్రిని కలిసిన వారిలో దుమాల మాజీ సర్పంచ్ కదిరే శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపిటిసి బాలకిషన్. సద్ది లక్ష్మారెడ్డి షేక్ గౌస్ గుండాటి రామ్ రెడ్డి. పడిగెల రవీందర్ బానోతు రాజు నాయక్ తదితరులు ఉన్నారు



కరీంనగర్ మహాపాదయాత్రను విజయవంతం చేయాలి

ఈ నెల 23న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మహాపాదయాత్ర.. బీజేపీ ముస్తాబాద్ మండల శాఖ పిలుపు

ముస్తాబాద్, నవంబర్ 21:(ప్రజా జ్యోతి):

కరీంనగర్‌లో ఈ నెల 23వ తేదీన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్వహించనున్న మహాపాదయాత్రను విజయవంతం చేయాలని బీజేపీ ముస్తాబాద్ మండల శాఖ నాయకులు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా శనివారం ముస్తాబాద్ మండలంలోని గూడెం మహేశ్వర గార్డెన్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతికుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ నెల 23న కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేపట్టనున్న మహాపాదయాత్రకు సంబంధించిన ఏర్పాట్లు, సన్నాహాలపై నాయకులు చర్చించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ మహాపాదయాత్ర విజయవంతానికి కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, నక్కదాసరి రవి, మెంగని శ్రీనివాస్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, బుచ్చెలి మహేశ్వరి, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మీస స్వామి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నాల సత్యం రెడ్డి, చిట్టినేని శ్రీనివాస్ రావు, జిల్లెల్ల మల్లేశం, ఉపసర్పంచులు నక్క రాజు, బట్టు నవీన్, జనార్దన్, మండల ఉపాధ్యక్షులు బెదురు ప్రశాంత్, కాసోడి రమేష్, బాధ నరేష్, చిగురు వెంకన్న, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు దీటి సత్తయ్య, శ్రావణ్, నవీన్, తిరుపతి, బూత్ అధ్యక్షులు పున్నం అనిల్, కర్ణాకర్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దివ్యాంగుల పాఠశాలకు 50 కిలోల బియ్యం అందించిన కౌన్సిలర్ బాకం సాయికిరణ్ యాదవ్

సుల్తానాబాద్, నవంబరు 21:(ప్రజా జ్యోతి)

సేవే లక్ష్యంగా, సమాజమే కుటుంబంగా భావిస్తూ 6వ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్ సేవా కార్యక్రమం చేపట్టారు. సుల్తానాబాద్ మార్కండేయ కాలనీలోని దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థుల అవసరాలను గుర్తించి తన ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. దివ్యాంగ విద్యార్థులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయం చేసినట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా బాధ్యతలకే పరిమితం కాకుండా, సామాజిక సేవలోనూ ముందుంటున్న సాయికిరణ్ యాదవ్‌ను పలువురు అభినందించారు.



ఘనంగా శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి వేడుకలు

చిప్పలపల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహణ

ముస్తాబాద్, నవంబర్ 21(ప్రజా జ్యోతి):

ముస్తాబాద్ మండల్ చిప్పలపల్లి గ్రామంలో శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని స్మరించుకుంటూ భక్తిశ్రద్ధలతో జయంతి కార్యక్రమాన్ని జరుపుకున్నారు.ఈ కార్య క్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాంచంద్రం, జె శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నరేష్, సుద్దాల దేవయ్య, వెం కట నరసయ్య, బాల కొమురయ్య, వెంగళం శ్రీనివాస్, మారెప్ అశోక్, రాములు తదితర గ్రామ పెద్దలు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామస్తుల సమక్షంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.



సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలి: సైబర్ ఎస్ఐ మారుతి

పెద్దపల్లి నవంబర్ 21 ప్రతినిధి, ప్రజా జ్యోతి:

విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని సైబర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మారుతి సూచించారు. స్మార్ట్‌ఫోన్లు, సామాజిక మాధ్యమాల వినియోగంలో నిర్లక్ష్యం చేయకుండా వ్యక్తిగత సమాచారాన్ని భద్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రీ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరింపులు, ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్ యాప్‌లు, నకిలీ ఉద్యోగాల పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆకర్షణీయమైన ఆఫర్లు, అపరిచిత వ్యక్తుల సందేశాలను నమ్మి మోసపోవద్దన్నారు. ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు వెల్లడించవద్దని స్పష్టం చేశారు.విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకూడదని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. స్మార్ట్‌ఫోన్లను అవసరాలకు అనుగుణంగా బాధ్యతా యుతంగా వినియోగించాలని, సామాజిక మాధ్యమాల్లో అపరిచి తులతో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బండారి సురేష్, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



నకిలీ విత్తనాలు, నాణ్యత లేని ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు.

- నకిలీ విత్తనాల విక్రయాలు, అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు.

- తరచూ నకిలీ విత్తనాల కేసుల్లో పట్టుబడితే పీడీ యాక్ట్ అమలు. - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 21 (ప్రజాజ్యోతి)



జిల్లాలో నకిలీ విత్తనాలు, నాణ్యత లేని ఎరువుల విక్రయాలు, అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్, వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాలను విక్రయించినా, అక్రమంగా రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని, తరచూ ఇటువంటి కేసుల్లో పట్టుబడే వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. శనివారం రోజున పోలీస్ , వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు, విక్రయ రికార్డులు, లైసెన్సులు, ఎరువులు, విత్తనాల నిల్వలు, బిల్లులు, రసీదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.జిల్లాలో నకిలీ విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఒక్క రైతు కూడా నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూడాల్సిన బాధ్యత పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులపై ఉందని, జిల్లాలోని ఫర్టిలైజర్, సీడ్స్ షాపులపై నిరంతరం నిఘా ఉంచి నకిలీ విత్తనాలు, నాణ్యత లేని ఎరువుల విక్రయాలు, అక్రమ రవాణాను అరికట్టేందుకు కృషి చేస్తున్నన్నారు.ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, నాణ్యతపై అనుమానం ఉన్నా లేదా ఎవరైనా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని జిల్లా ప్రజలకు, రైతులకు సూచించారు.రైతులను నకిలీ విత్తనాలు, నాణ్యత లేని ఎరువుల బారి నుంచి రక్షించేందుకు జిల్లా పోలీస్, వ్యవసాయ శాఖ సమన్వయంతో నిరంతరం తనిఖీలు కొనసాగిస్తాయని తెలిపారు. ఈతనిఖీల్లో పోలీస్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆలయాల్లో చోరీలకు పాల్పడిన దొంగ అరెస్ట్ -- రిమాండ్‌కు తరలింపు.....

ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్. రమేష్....

ఎల్లారెడ్డిపేట నవంబర్ 21 (ప్రజా జ్యోతి)



ఎల్లారెడ్డిపేట మండలంలో గురువారం రోజున గొల్లపల్లి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం హుండీని పగలగొట్టి అందులో ఉన్న సుమారు రూ.3,000 నగదును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. అదేవిధంగా గొల్లపల్లి గ్రామంలోని శివాలయం మరియు కొత్తకుంట హనుమాన్ దేవాలయాల్లో కూడా దొంగతనాలు జరిగినట్లు నిమ్మతుల రామ్ రెడ్డి, తండ్రి వెంకట్ రెడ్డి, గొల్లపల్లి గ్రామం, ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్. రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆధారాలు సేకరించి గొల్లపల్లి గ్రామానికి చెందిన ముద్రకోల నరసింహులు, కులం పూసల, అనే వ్యక్తి సదరు దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ఎన్. రమేష్ తెలిపారు

ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

ఇల్లంతకుంట నవంబర్ 21(ప్రజాజ్యోతి)



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పల్లె రిషిత అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠ శాల ప్రధానో పాధ్యా యురాలు మేకల పావని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 న, పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై ఈనెల 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరులో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సాన బాబు తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బట్టు పద్మ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

మంథని జెడ్ పిహెచ్ ఎస్ గర్ల్స్ లో ఈఎల్ టీఏ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ ఒలంపియాడ్, టెడ్ టాక్ ప్రతిభా పోటీలు

మంథని, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):




మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం తెలంగాణా ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఈఎల్ టీఏ) ఆధ్వర్యంలో జూనియర్స్, సీనియర్ విద్యార్థుల ప్రాతిపదిక ఇంగ్లీష్ ఒలంపియాడ్, టెడ్ టాక్ ప్రతిభ పోటీలు నిర్వహించారు. మంథని మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలను జూనియర్స్ సీనియర్స్ భాగంలో నిర్వహించారు. ఈ పోటీల్లో జూనియర్స్ ఒలంపియాడ్ విభాగంలో కె. విశ్వ ప్రణీత్ (మంథని జెడ్ పిహెచ్ ఎస్ గర్ల్స్), టెడ్ టాక్ విభాగంలో ఆర్. స్నేహిత్ (మంథని జెడ్ పిహెచ్ ఎస్ గర్ల్స్), సీనియర్స్ ఒలంపియాడ్ విభాగంలో నిత్య శ్రీ జెడ్ పిహెచ్ ఎస్ ఎక్లాస్ పూర్, టెడ్ టాక్ విభాగంలో డి. సాయి దివ్యమనస్విని (మంథని జెడ్ పిహెచ్ ఎస్ గర్ల్స్), పోటీల్లో ప్రథమ స్థానం సాధించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు డిసెంబర్ లో పెద్దపల్లిలో జరిగే జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. సుమలత పాల్గొని గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ పోటీల్లో ఆంగ్ల ఉపాధ్యాయులు జి.శేషాది, ఎస్.ఉమామహేష్, జె.సావిత్రి, మంథని మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆడపిల్ల వివాహానికి పుస్తె మట్టెలు వితరణ

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు

ముస్తాబాద్, నవంబర్ 21:(ప్రజా జ్యోతి):



మానవత్వంతో స్పందించి ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని పలువురు కొనియాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన సుద్దాల జ్యోతి -- హనుమయ్య దంపతుల రెండో కుమార్తె తనివిక వివాహం రేపు అనగా ఆదివారము జరగనున్న నేపథ్యంలో, వారి కుటుంబ పరిస్థితిని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు వివరించడంతో చిట్నేని మాధవి -- వెంకటేశ్వరరావు దంపతులు మంచి మనసుతో స్పందించారు. వివాహానికి అవసరమైన పుస్తె మట్టెలను వితరణ చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆడపిల్ల వివాహానికి తమ వంతు సహాయం అందించి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా సుద్దాల జ్యోతి -- హనుమయ్య దంపతులు చిట్నేని మాధవి -- వెంకటేశ్వరరావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాడిచర్ల శ్రీనివాస్, ఉపసర్పంచ్ రామచంద్రము, మాజీ ఏఎంసీ డైరెక్టర్ సుద్దాల రాజయ్య, కొమ్మటి శ్రీనివాస్, పారిపెల్లి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్నకొండలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

చొప్పదండి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):

చొప్పదండి మండలం అర్నకొండ గ్రామంలో శనివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల భారాస ప్రభుత్వంలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డు అందించడంతో పాటు సన్న బియ్యంతో వారి కడుపు నింపుతున్నామన్నారు. ఎమ్మెల్యే సత్యం కృషి, పట్టుదలతో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు దూసుకెళ్తుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను అందించడం లో కూడా ముందు ఉంటుందని తెలిపారు. చేయుత పెన్షన్ల తో పాటు భూమి లేని నిరుపేద కుటుంబాలకు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు గల వ్యక్తులకు నూతనంగా ఇందిరమ్మ భీమా పథకం ద్వారా 5లక్షల రూపాయిల ఆర్థిక సహాయం అందించే పథకానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నాం అని తెలియజేశారు. అనంతరం అధికారులతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్లూరి లక్ష్మి, చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ సరిత, వైస్ చైర్ పర్సన్ మానస, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చందు,ఉప సర్పంచ్ జక్కుల అనిల్ కుమార్, నెరుమట్ల మల్లేశం, సింగిల్ విండో డైరెక్టర్ లు ఎల్లాల సంతోష్ రెడ్డి,బుస భీమయ్య,రాపెల్లి ఐలయ్య,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వప్న, గర్షకుర్తి సునీత, జక్కుల జనార్దన్,ఇరుకుళ్ళ సంతోష్, బుస అజయ్,బడుగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్న

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ,నవంబర్,21:ప్రజాజ్యోతి.

జగిత్యాల జిల్లా కొండగట్టులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో స్వామివారి చందనోత్సవం, పుష్ప సంప్రోక్షణ కార్యక్రమం అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భముగా ఆలయ అర్చకులు, వేదంపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి కండువా కప్పి ఆశీస్సులు అందించారు. స్వామివారి నిజరూప దర్శనం చేసుకొని ప్రత్యేకపూజలునిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో రాజన్న సిరి సిల్ల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, కూరగాయల. కొమురయ్య, కౌన్సిలర్, తోట. రాజు,వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కనికరపు. రాకేష్, పంగల. రమేశ్ పటేల్,వేములవాడ ఉమ్మడి పట్టణ అధ్యక్షులు, ఇప్ప పూల. అజయ్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

టీ ఎస్ టీ యు ఎఫ్ డిమాండ్

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

కేజీబీవీ ఉపాధ్యాయుల సమ్మెకాలపు వేతనాలు చెల్లించాలి

ఇల్లంతకుంట నవంబర్ 21(ప్రజాజ్యోతి)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వివిధ పాఠశాలల్లో టీ ఎస్ టీ యు ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీ ఎస్ టీ యు ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుండమనేని మహేందర్‌రావు, ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పీఆర్సీ నివేదికపై కాలయాపన చేయకుండా వెంటనే నివేదిక తెప్పించుకుని మెరుగైన ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని అమలు చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ బిల్లులన్నింటినీ క్లియర్ చేయడంతో పాటు, రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల వేతనాలను 010 పద్దు కింద చెల్లించాలని, గురుకుల పాఠశాలల టైమ్‌టేబుల్‌ను సవరించాలని, కేజీబీవీ ఉద్యోగులకు కనీస టైమ్ స్కేల్ అమలు చేయడంతో పాటు సమ్మెకాలపు వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెజగం సురేష్, టీ ఎస్ టీ యు ఎఫ్ జిల్లా కార్యదర్శి తిరుపతి జాదవ్, మండల అధ్యక్షుడు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పేరుతో. అనుమతి లేకుండా. గుట్టలు తోడేస్తున్న పట్టించుకోరేంది.

కాల్వ శ్రీరాంపూర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాతుపల్లి గ్రామ శివారులో గల. రాయలింగం గుట్ట నుండి టిప్పర్ల ద్వారా. మట్టిని అభివృద్ధి పేరుతో అనుమతి లేకుండా టిప్పర్ల ద్వారా.అక్రమంగా తరలిస్తున్న. సంబంధిత మైనింగ్ .రెవెన్యూ అధికారులు .చూస్తూ ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని. ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుట్టలను తోడేయడం వల్ల ప్రకృతి అంతరించిపోయే ప్రమాదం ఉందని పలువురు వాపోతున్నారు. పెద్ద రాతిపల్లి నుండి కూనారం వర కురోడ్డు వేస్తున్న కాంట్రాక్టర్. రాయలింగం బుడ్డి గుట్ట నుండి.టిప్పర్ల ద్వారా పెద్ద రాతి పల్లి గ్రామ శివారులో గల.తిరుమల ఆయిల్ ఫ్యాక్టరీ సమీపంలో డంపు ఏర్పాటు చేసి .ఆ నుండి టిప్పర్లలో అధిక బరువుతో రోడ్డుపై నడిపించడంతో ప్రయాణికుల సౌకర్యార్థం కోట్లాది రూపాయలు వెచ్చించి వేసిన రోడ్డు. చెడిపోయే ప్రమాదం ఉందని పలువురు వాపోతున్నారు. అనుమతి గోరంత ఉన్న కొండని తవ్వుతున్న సంబంధిత మైనింగ్ .రెవెన్యూ అధికారులు చూస్తూ ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని. పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు. ప్రజాప్రతినిధులు.చర్య తీసుకుని. అక్రమ మట్టిదందను నియంత్రించి.రోడ్డును కాపాడాలని.ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన

ఇల్లంతకుంట నవంబర్ 21(ప్రజా జ్యోతి)

విద్యార్థులు మత్తు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ విద్యపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో శనివారం రోజు ణూూజొచీ యూనిట్ సభ్యులు ఇల్లంతకుంట మండలం రహీంకాణపేట తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణ, ఎన్ డి పి ఎస్ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ణూూజొచీ యూనిట్ సభ్యులు, ప్యానెల్ లాయర్ కడగండ్ల తిరుపతి మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసం, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, విక్రయం, కలిగి ఉండటానికి సంబంధించి చీణూూ చట్టం--1985లోని నిబంధనలు, ఉల్లంఘిస్తే ఎదురయ్యే శిక్షల గురించి అవగాహన కల్పించారు.విద్యార్థులు చిన్న వయస్సులోనే చెడు అలవాట్లకు బానిసలు కాకుండా, చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడలు, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జి. అంజయ్య, అధ్యాపక బృందం, పారాలీగల్ వాలంటీర్ లావణ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రతి కుటుంబానికి ఇం దురమ్మ బీమా పథకం. ఎంతో భరోసా.

సర్పంచ్. తుల మనోహర్ రావు.

కాల్వ శ్రీరాంపూర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ భీమ పథకం ఎంతో ధీమగా ఉంటుందని సర్పంచ్ తుల మనోహర్రావు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .మోట్లపల్లి గ్రామంలో సర్పంచ్ తుల మనోహర్రావు ఇందిరమ్మ భీమా పథకాన్ని ఆయన శనివారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు ఉన్న కుటుంబ యజమాని. దరఖాస్తు చేసుకొని భీమ పథకానికి అర్హత పొందాలని సూచించారు. అనంతరం ఇటీవల మంజూరైన చేయూత పింఛన్ మంజూరు పాత్రాలను. లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ మహేందర్ రెడ్డి. వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గురువుపై గౌరవం.. 20 ఏళ్లైనా చెరగని అనుబంధం

గురువు కుమార్తె వివాహానికి ఆర్థిక సాయం

ఆదర్శంగా నిలిచిన కాకతీయ హైస్కూల్ 2004--05 బ్యాచ్

జమ్మికుంట, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

గురువు నేర్పిన విద్యాబుద్ధులు, చూపిన మార్గం విద్యార్థుల జీవితాల్లో ఎంతటి ప్రభావం చూపుతాయో కాకతీయ హైస్కూల్ 2004--05 బ్యాచ్ విద్యార్థులు చాటిచెప్పారు. దాదాపు 20 ఏళ్లు గడిచినా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుపై అభిమానం, ఆయన కుటుంబంపై ఆప్యాయతను మరువకుండా, గురువు కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వానికి మచ్చుతునకగా నిలిచారు. జమ్మికుంట కాకతీయ హైస్కూల్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ గురువు కీర్తిశేషులు బుర్ర సంజీవ్ గారి ప్రథమ కుమార్తె మధుహాసిని--సాయికృష్ణ వివాహాన్ని పురస్కరించుకుని రూ.90 వేల ఆర్థిక సహాయాన్ని సేకరించి వివాహ వేడుకలో అందజేశారు. ఇందులో రూ.60 వేల నగదును చెక్కు రూపంలో, రూ.15 వేలతో బీరువా, కూలర్‌ను 2005--06 బ్యాచ్ విద్యార్థుల తరఫున అందించారు. మరో రూ.15 వేలతో చిన్నారి కళాశాల ఫీజు చెల్లించి కుటుంబానికి అండగా నిలిచారు. గతంలో 2012లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలోనూ గురువు సంజీవ్ కుటుంబానికి రూ.35 వేల ఆర్థిక సహాయం అందించడం



విశేషం. గురువు భౌతికంగా దూరమైనప్పటికీ ఆయన నేర్పిన విలువలు, జ్ఞాపకాలు విద్యార్థుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని ఈ సహాయం మరోసారి నిరూపించింది.వివాహ వేడుకకు హాజరైన బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు గురువు వట్ల విద్యార్థులు చూపిన ప్రేమాభిమానాలు, బాధ్యత, సేవాభావాన్ని అభినందించారు. చదువు చెప్పిన గురువు కుటుంబాన్ని తమ కుటుంబంగా భావించి కష్టసుఖాల్లో తోడుగా నిలవడం నేటి విద్యార్థులకు గొప్ప సందేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబీరి శ్రీకాంత్, జక్కు రజనీకాంత్, పైండ్ల రాజేష్ రెడ్డి, పిల్లల శ్రీనివాస్, నాగలగని మధు, వొల్లల అజయ్, పలకల చంద్ర రెడ్డి, కండెం రాజేష్, పొద్దుటూరి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. గురువుపై గౌరవం, తోటి మనిషిపై బాధ్యత, ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉంటే సమాజంలో ఎన్నో మంచి మార్పులు సాధ్యమవుతాయని ఈ పూర్వ విద్యార్థులు తమ ఆచరణతో చాటిచెప్పారు.

రేణుక--జమదగ్ని ల కల్యాణ మహోత్సవానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఆహ్వానం

కోనరావుపేట,నవంబర్.21(ప్రజాజ్యోతి)

కొనరావుపేట మండలం కొలనూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 1వ తేదీన నిర్వహించనున్న శ్రీ రేణుక--జమదగ్ని ల కల్యాణ మహోత్సవం (సిద్ధోగం) కార్యక్రమానికి హాజరుకావాలని వేములవాడ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కొలనూర్ గౌడ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా గౌడ సంఘానికి చెందిన పలువురు పెద్దలు, సభ్యులు కలిసి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కలిసి కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. డిసెంబర్ 1న నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు బుర్ర పవన్ కుమార్ గౌడ్, తాళ్లపెల్లి నారాయణ గౌడ్‌తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు. వీరితో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబోయిన తిరుపతి యాదవ్, బొలగం కమలాకర్, నుగురి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



యాంటీబయాటిక్స్‌ను వైద్యుల సూచన మేరకే వాడాలి

ఇష్టానుసారంగా వాడితే ఆరోగ్యానికి ముప్పు తప్పదు

సివిఎం కళాశాల చైర్మన్ డాక్టర్ శ్రీధర్ చాట్ల


కరీంనగర్ రూరల్,నవంబర్ 21,(ప్రజాజ్యోతి):



యాంటీబయాటిక్స్‌ను వైద్యుల సూచన మేరకే వినియోగించాలని, ఇష్టానుసారంగా వాడితే యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ పెరిగి ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లు తుందని సివిఎం కళాశాల చైర్మన్ డాక్టర్ శ్రీధర్ చాట్ల సూచించారు,జాతీయ ఫార్మసీ వారోత్సవాలు, ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం సందర్భంగా శనివారం కరీంనగర్ జిల్లా వెలిచాల గ్రామంలో సివిఎం కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలో ర్యాలీగా తిరుగుతూ యాంటీబయాటిక్స్ వినియోగంపై ప్రజలకు సూచనలు చేశారు.గ్రామ సర్పంచ్ వి. నర్సింగరావు మాట్లాడుతూ.. యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని,మందులను బాధ్యతాయుతంగా విని యోగించాలని సూచించారు.కళాశాల చైర్మన్ డాక్టర్ శ్రీధర్ చాట్ల మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర కీలక మని, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.వైద్యుల సలహా లేకుండా యాంటీ బయాటిక్స్ వాడకూడదని, సూచించిన చికిత్సను వైద్యుల మార్గదర్శకత్వంలో పూర్తిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాజా నరేందర్,అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్థులు సహా సుమారు 200 మంది పాల్గొన్నారు.



వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన విజ్ఞానయోధుడు... - సర్ సి.వి.రామన్



నా మతం సైన్స్, దానినే జీవితాంతం ఆరాధిస్తా... రామన్

విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు

వేములవాడ,నవంబర్,21:ప్రజాజ్యోతి.

ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త సి.వి. రామన్ 56వ వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "సైన్స్ లో ఎవరూ చేయని సాహసాలను అత్యంత సునాయాసంగా చేధించి ప్రపంచ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ధ్రువతార, పరిశోధనా మార్గంలో కాంతిరేఖ సర్ సి.వి. రామన్ అని, వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్ ను శక్తివంతంగా చూపి అబ్బురపరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా సి.వి. రామన్ నిలిచారని, వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అందుకున్న కాంతిపుంజం, ప్రతిష్టాత్మక భారతరత్న అందుకున్న తొలి వైజ్ఞాన కెరటం, ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన విజ్ఞానయోధుడు, ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తుల్లో సి.వి. రామన్ మొదటి వాడని, విజ్ఞాన ఆవిష్కరణలో భారతీయులకు నోబెల్ రావడం గగనమని, అలాంటిది సర్ సివి రామన్ ఆ ఘనత సాధించారని, అంతేకాదు విజ్ఞాన శాస్త్రంలో ఆ ఘనత సాధించిన ఏకైక ఆసియా వాసిగానూ ఖ్యాతి గడించాడని, పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేంటని, విదేశీయులే పరిశోధనల కోసం ఇక్కడికి రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రామన్ అని, రామన్ ముందు వరకు సైన్స్ లో నోబెల్ బహుమతులు పాశ్చాత్యులకే



దక్కేవని, కానీ రామన్ అచ్చమైన భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని తలమానికమైన పరిశోధన జరిపి సైన్స్ లో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ బహుమతి సాధించిపెట్టారని, నా మతం సైన్స్ దానినే జీవితాంతం ఆరాధిస్తా అని చెప్పి తుది శ్వాస వరకు శాస్త్రోన్వేషణలోనే జరిపిన దార్శనికుడు సి.వి. రామన్ "అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుర్రం బాలకిషన్, దుర్శేటి లక్ష్మీనారాయణ, కంకెల్కార్ మోహన్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వద్దు

లక్ష్యాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి

క్షేత్రస్థాయి పర్యవేక్షణ పెంచాలి.. అధికారులకు

డీఎంహెచ్ఓ డాక్టర్ వై. పవిత్ర సూచన

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 21, ప్రజాజ్యోతి:

జిల్లాలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర అధికారులకు సూచించారు. ప్రతి కార్యక్రమానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించడంతో పాటు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను పెంచాలని ఆదేశించారు. శనివారం పెద్దపల్లిలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, పురోగతిపై ప్రోగ్రామ్ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీడీ, క్షయ వ్యాధి నియంత్రణ (ఎన్‌టీఈపీ), జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం), అంటువ్యాధుల నిఘా (ఐడీఎస్‌పీ), మాతా శిశు ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ, టీకాల కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ప్రతి జాతీయ ఆరోగ్య కార్యక్రమం నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని డాక్టర్ పవిత్ర స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరును నిరంతరం సమీక్షిస్తూ వైద్య సేవల నాణ్యతను మెరుగుపరచాలన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంటువ్యాధులు, జీవనశైలి వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఎన్‌సీడీ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు రక్తపోటు, మధుమేహ పరీక్షలను విస్తృతంగా నిర్వహించాలని, క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా అనుమానితులకు పరీక్షలు చేపట్టి వ్యాధి నిర్ధారణ అయిన వారికి నిరంతర చికిత్స అందించాలని ఆదేశించారు. అంటువ్యాధుల వ్యాప్తిపై నిరంతరం నిఘా ఉంచి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా హెచ్ఎంఐఎస్‌తో పాటు సంబంధిత పోర్టళ్లలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఖచ్చితంగా నమోదు చేయాలని, ప్రతి ప్రోగ్రామ్ అధికారి తమ పరిధిలోని కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో పెద్దపల్లి జిల్లాను మెరుగైన స్థానంలో నిలిపేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీఎంహెచ్ఓ డాక్టర్ వై. పవిత్ర పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



కార్తీక మాసం సందర్భంగా మోహినికుంట పాఠశాలలో వనభోజన కార్యక్రమం

ఆటపాటలతో సందడిగా సాగిన వేడుకలు.. విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ముస్తాబాద్, నవంబర్ 21:(ప్రజా జ్యోతి):

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం వనభోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మోహినికుంట మాజీ సర్పంచ్, మాజీ రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల వనజ గోపాల్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఉత్సాహంగా ఆటపాటల్లో పాల్గొని సందడి చేశారు. అనంతరం అందరూ కలిసి వనభోజనాలు చేస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమానికి మోతె నర్సింలు గౌడ్, మోతె పరశురాములు గౌడ్ దాతలుగా సహకరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సహకరించిన మోతె నర్సింలు గౌడ్‌ను కల్వకుంట్ల గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ బిల్లం మురళి, కల్వకుంట్ల శ్రీనివాసరావు, జంపెల్లి అంజయ్య, మెరుగు నాంపల్లి గౌడ్, పల్లాటి వెంకటి తదితర పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిల్లం మురళి, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కల్వకుంట్ల శ్రీనివాసరావు, మాజీ ఉపసర్పంచ్ నారాయణోజు సంధ్య, వార్డు సభ్యులు సుమన్, సకేత్, సోనీ, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నారాయణోజు సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు, కరుణశ్రీ, స్రవంతి, కదిరే పరశురాములు గౌడ్, అంగన్‌వాడీ టీచర్ పల్లాటి భాగ్య, పాఠశాల చైర్మన్ మెరుగు స్రవంతి పాల్గొన్నారు. అలాగే జంపెల్లి అంజయ్య, జంపెల్లి దేవయ్య, మెరుగు నాంపల్లి గౌడ్, రాజాం బాబు, సోమర్‌పేట రాకేష్, బిల్లం సురేష్, యాసీం, పల్లాటి వెంకటి, యాదగిరి, బొల్లవేణి వెంకటమ్మ, ఎడ్ల లక్ష్మీ నరసవ్వ, రాధమ్మ, ఎడ్ల రాజ నరసవ్వ, రజిత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తుల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని పెంపొందిస్తూ, ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగిన ఈ వనభోజన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.



మహా పాదయాత్రకు ఇల్లందకుంట మండలం నుంచి భారీగా తరలిరావాలి

ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలి : బైరెడ్డి రమణారెడ్డి

ఇల్లందకుంట, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ ఈ నెల 23న కరీంనగర్ జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నిర్వహించనున్న మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ఇల్లందకుంట మండల బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇల్లందకుంటలో మండల ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల ఇన్‌చార్జిల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సంపెల్లి సంపత్ రావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం -- అరాచకాన్ని అంతం చేద్దాం అనే నినాదంతో, ఎస్ఐఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న మహా పాదయాత్రకు ఇల్లందకుంట మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున జన సమీకరణ చేపట్టి పాదయాత్రను విజయవంతం చేయాలని సూచించారు. మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, ప్రజలు, మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం వాటిని తమ పథకాలుగా ప్రచారం చేసుకుంటోందని ఆరోపించారు. ఎస్ఐఆర్ అంశంపై కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అపోహలు సృష్టిస్తూ ఎన్నికల సంఘం పనితీరుపై తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు. ఈ అంశంపై ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత బీజేపీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 23న కరీంనగర్‌లో నిర్వహించనున్న జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ మహా పాదయాత్రకు ఇల్లందకుంట మండలం నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ రాంబాబు, ఉప్పుల రమేష్, కొత్త శ్రీనివాస్, ఇంగ్లే ప్రభాకర్, నల్ల లింగారెడ్డి, తాళ్ల లావణ్యపాపిరెడ్డి, చింతల ఐలయ్య, మడ్డి శ్రీనివాస్, కొక్కుల దేవేందర్, ఆసల సుధాకర్, గుడికందుల పావని, ఉప్పు దుర్గయ్య, సోమిడి సురేందర్, జిల్లెల్ల శ్రీపాల్ రెడ్డి, మట్ట పవన్ రెడ్డి, దేవునూరి లచ్చన్న, గురుకుంట్ల సంజీవ్, చిట్ల శ్రీనివాస్, జోడు సంపత్, వడ్లకొండ జలపతి, మద్దూరి మల్లేష్, రమక్క, కనుమల్ల రాయమల్లు, బక్కతట్ల రాకేష్, చీపతి శ్రీకాంత్, రావుల అశోక్, శనిగరపు శ్రవణ్, కండె స్వామి దాస్, కొత్తూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు



పింఛన్ మంజూరుకు రూ.10 వేల లంచం

ఏసీబీ వలకు చిక్కిన గ్రామ కార్యదర్శి

బాధితుడి ఇంట్లోనే రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత

పై అధికారులకు ఇవ్వాలంటూ డబ్బుల కోసం ఒత్తిడి

ఇతర లబ్ధిదారుల నుంచీ వసూళ్లు చేసినట్లు ఆరోపణలు



కరీంనగర్ క్రైం, నవంబర్ 21, (ప్రజాజ్యోతి):

పేదలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొందరు ఉద్యోగుల అవినీతి కారణంగా అభాసుపాలవుతున్నాయి. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించాల్సిన బాధ్యతను విస్మరించి,అందుకు లంచాలు డిమాండ్ చేస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా వితంతు పింఛన్ మంజూరు చేయడానికి రూ. 10 వేలు లంచం డిమాండ్ చేసిన ఓ గ్రామపంచాయతీ కార్యదర్శి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. బాధితుడి ఇంట్లోనే లంచం సొమ్ము తీసుకుంటుండగా అధికారులు పక్కా ప్రణాళికతో దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటన మానకొండూరు మండలంలో కలకలం రేపింది.

పింఛన్ కోసం లంచం డిమాండ్...

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం లక్ష్మీపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఏసీబీ డిఎస్పి గట్ల మహేందర్ వెల్లడించిన వివరాల ప్రకారం.. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన పెద్ద రాజిరెడ్డి తన కోడలికి వితంతు పింఛన్ మంజూరు చేయించేందుకు సంబంధిత అధికారులను సంప్రదించాడు. అయితే పింఛన్ మంజూరు విషయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లావుడ్య చవాన్ లాల్ అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు తెలిసింది. భూమి,ట్రాక్టర్ ఉన్నాయనే కారణాలను చూపుతూ పింఛన్‌కు అర్హత లేదంటూ తొలుత ఇబ్బందులకు గురిచేసినట్లు బాధితుడు ఆరోపించాడు. అనంతరం పింఛన్ మంజూరు చేయాలంటే రూ. 10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

పై అధికారులకు ఇవ్వాలంటూ ఒత్తిడి...

పింఛన్‌కు సంబంధించిన వివరాలు, అవసరమైన పత్రాలు అందించినప్పటికీ కార్యదర్శి డబ్బుల కోసం ఒత్తిడి చేసినట్లు బాధితుడు తెలిపాడు. పై అధికారులకు ఇవ్వాల్సి ఉంటుందని చెబుతూ లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపించాడు. ప్రభుత్వ పథకం ద్వారా రావాల్సిన ఆర్థిక సహాయం కోసం కూడా డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి రావడంతో బాధితుడు తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. పలుమార్లు కార్యదర్శిని సంప్రదించినా సమస్య పరిష్కారం కాకపోవడంతో చివరకు ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.

వలపన్ని పట్టుకున్న ఏసీబీ...

బాధితుడి ఫిర్యాదును స్వీకరించిన ఏసీబీ అధికారులు విచారణ చేపట్టి కార్యాచరణ రూపొందించారు. ఇందులో భాగంగా శనివారం పెద్ద రాజిరెడ్డి ఇంట్లో కార్యదర్శి లావుడ్య చవాన్ లాల్ రూ. 10 వేల లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ బృందం దాడి చేసింది. నగదు స్వీకరిస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఏసీబీ డిఎస్పి గట్ల మహేందర్ ఆధ్వర్యంలో సీఐలు తిరుపతి,ప్రేమ్‌కుమార్ నేతృత్వంలోని బృందం ఈ దాడిలో పాల్గొంది. కార్యదర్శిని అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ చేపట్టింది.

రికార్డుల పరిశీలన.. విచారణ...

దాడి అనంతరం ఏసీబీ అధికారులు మండల పరిషత్ కార్యాలయంలో పింఛన్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించి వివరాలు సేకరించారు. పింఛన్ దరఖాస్తులు,వాటి పరిశీలన,మంజూరు ప్రక్రియకు సంబంధించిన అంశాలపై ఆరా తీసినట్లు సమాచారం. నిందితుడిని ఏసీబీ కోర్టులో హాజరుపరిచినట్లు అధికారులు వెల్లడించారు.

ఇతర లబ్ధిదారుల నుంచీ డబ్బుల వసూళ్ల ఆరోపణలు...

ఇదిలా ఉండగా లక్ష్మీపూర్ గ్రామంలో ఇతర పింఛన్ లబ్ధిదారుల నుంచి కూడా ఒక్కొక్కరి వద్ద రూ. 10 వేల చొప్పున వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అర్హులైన పేదలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం, చివరకు లంచాలు చెల్లించాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణలపై కూడా సమగ్ర విచారణ జరిపితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందేనా?

ప్రభుత్వం పేదలు,వితంతువులు,వృద్ధులు,ఇతర అర్హులైన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో వాటి అమలులో అక్రమాలు చోటుచేసుకుంటే నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో లక్ష్మీపూర్ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, ఇతర లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేశారనే ఆరోపణల నిజానిజాలను నిగ్గుతేల్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి

సూపర్ ఎల్‌నినో కరువు పరిస్థితుల నేపథ్యంలో నీటి వినియోగంపై అప్రమత్తంగా ఉండాలి

ఐదు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేసిన రైతు సంపత్‌రావును అభినందించిన వ్యవసాయ అధికారులు

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 21, ప్రజాజ్యోతి:

సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రానున్న యాసంగి సీజన్‌లో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు నీటి వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి డి. నాగార్జున సూచించారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయడంపై దృష్టి సారించాలని కోరారు. శనివారం పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామానికి చెందిన రైతు బండ సంపత్‌రావు సాగు చేసిన మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి డి. నాగార్జున, వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్‌కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా యాసంగి సాగు ప్రణాళికపై రైతుకు పలు సూచనలు చేశారు. వానాకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రానున్న యాసంగి సీజన్‌లో నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉందని నాగార్జున తెలిపారు. ఈ పరిస్థితుల్లో వరి సాగు వల్ల నీటి వినియోగం పెరిగే అవకాశం ఉన్నందున మొక్కజొన్న, శనగ, వేరుశనగ, నువ్వులు, పెసర్లు, మినుములు, పొద్దుతిరుగుడు, కుసుమ, ఆముదం వంటి ఆరుతడి పంటలను ప్రత్యామ్నాయంగా ఎంచుకోవాలని సూచించారు. ఐదు ఎకరాల్లో వరికి బదులుగా మొక్కజొన్న సాగు చేస్తున్న రైతు బండ సంపత్‌రావును ఈ సందర్భంగా అధికారులు అభినందించారు. మిగతా రైతులు కూడా పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికలో మార్పులు చేసుకుని, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.



వృద్ధురాలి అనుమానాస్పద మృతి.. సమాధి నుంచి మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం

గంగాధర 21/నవంబర్/2026: (ప్రజా జ్యోతి):

గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామంలో ఓ వృద్ధురాలి అనుమానాస్పద మృతి స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం.. రంగారావుపల్లికి చెందిన దోమకొండ శంకరమ్మ (70) ఈ నెల 8వ తేదీన అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. తల్లి మరణంపై అనుమానం వ్యక్తం చేస్తూ కొత్తపల్లి మండలం చింతకుంట (శాంతినగర్) గ్రామానికి చెందిన మృతురాలి కుమారుడు దోమకొండ అంజయ్య నవంబర్ 20వ తేదిన గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన తల్లి మృతి వెనుక తండ్రి దోమకొండ రామయ్య, మనవడు దోమకొండ శివకుమార్, కోడలు దోమకొండ కీర్తనల ప్రమేయం ఉన్నట్లు ఆయన తన ఫిర్యాదులో అనుమానం వ్యక్తం చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా చట్టపరమైన అనుమతులు తీసుకుని, ఇప్పటికే సమాధి చేసిన శంకరమ్మ మృతదేహాన్ని శనివారం వెలికితీశారు. అనంతరం వైద్యుల బృందం సమక్షంలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా, అన్ని కోణాల్లో లోతుగా విచారణ జరిపి అసలు నిజాలను వెలికితీస్తామని గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.



బేగంపేట వాసికి అంతర్జాతీయ గుర్తింపు

రామగిరి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేటకు చెందిన కొక్కుల సురేష్ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో అరుదైన ఘనత సాధించారు. దేశవ్యాప్తంగా 8.3 లక్షల మంది అడ్వైజర్లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 334 మందిలో చోటు సంపాదించి ప్రతిష్ఠాత్మక జజుూ క్లబ్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా దక్షిణ కొరియాలో నిర్వహించిన అంతర్జాతీయ కార్యక్రమంలో అవార్డును అందు కున్నారు. కృషి, పట్టుదలతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సురేష్ తన స్వగ్రామం బేగంపేట గ్రామ ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తాయి..



పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండ

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ,నవంబర్,21:ప్రజాజ్యోతి.

వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యేక్యాంపుకార్యాలయంలో వేముల వాడ రూరల్ పరిధిలోని అర్హులైన 38 మంది లబ్ధిదారులకు రూ.13 లక్షల 92 వేల, అర్బన్ మండల పరిధిలో 31 మంది లబ్ధిదారులకు 9 లక్షల 47 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ అనారోగ్యంతో వైద్య చికిత్సలు చేయించుకుంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసానిస్తోందని పేర్కొన్నారు. ఆర్థిక స్థోమత లేక వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ, వారి కష్టాల్లో భాగస్వామి అవుతోందన్నారు.ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్నారు.



ట్రినిటీ మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువత పోటెత్తింది

45 ప్రముఖ కంపెనీలు.. వెయ్యి మందికి పైగా యువత హాజరు

చిన్న ఉద్యోగమే గొప్ప భవిష్యత్తుకు పునాది: మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 21, ప్రజాజ్యోతి:



నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. పెద్దపల్లి పట్టణంలోని ప్రగతినగర్‌లో ఉన్న ట్రినిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో శనివారం నిర్వహించిన ఈ జాబ్ మేళాకు 45 ప్రముఖ కంపెనీలు తరలిరాగా, వెయ్యి మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగాల కోసం హాజరయ్యారు.ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో, సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ప్రాంతంలోని ఏ యువతీ యువకుడికి ఉద్యోగం వచ్చినా తమ కుటుంబ సభ్యులకు ఉద్యోగం వచ్చినంత సంతోషంగా భావిస్తానని అన్నారు. ప్రతి ఇంట్లో ఒకరికి ఉద్యోగం లభిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా బలోపేతం అవుతుందని, యువత ఉద్యోగాల్లో స్థిరపడితే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.నేటి చిన్న ఉద్యోగమే రేపటి గొప్ప భవిష్యత్తుకు పునాది అని, ప్రారంభంలో లభించిన ఉద్యోగాన్ని చిన్నదిగా భావించి నిరుత్సాహ పడకూడదని యువతకు సూచించారు. ఉద్యోగం ద్వారా పొందే అనుభవం, నైపుణ్యాలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు మార్గం చూపుతాయని చెప్పారు. మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఉద్యోగాలు సాధించి ఆర్థిక స్వావలంబన పొందాలని ఆకాంక్షించారు.ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే విద్య అత్యంత కీలకమని, నాణ్యమైన విద్యతో పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు సైతం ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని అన్నారు. ట్రినిటీ విద్యాసంస్థల్లో చదువుకున్న వేలాది మంది విద్యార్థులు దేశ, విదేశాల్లో వివిధ రంగాల్లో స్థిరపడటం గర్వకారణమని పేర్కొన్నారు. గతంలో పోలీస్, పారామిలటరీ ఉద్యోగాల కోసం యువతకు ప్రత్యేక శిక్షణ అందించి వందలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని గుర్తుచేశారు.కేవలం ట్రినిటీ విద్యాసంస్థల విద్యార్థులకే కాకుండా నియోజకవర్గంలోని అన్ని కళాశాలల విద్యార్థులతో పాటు ఇతర ప్రాంతాల నిరుద్యోగ యువతకు కూడా అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ఉపాధి కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ జాబ్ మేళాలో సాఫ్ట్‌వేర్, ఫైనాన్స్, ఫార్మా, మేనేజ్‌మెంట్ తదితర రంగాలకు చెందిన 45 కంపెనీల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. పదో తరగతి నుంచి ఇంజనీరింగ్, ఫార్మసీ, డిప్లొమా వరకు వివిధ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు వారి అర్హతలు, నైపుణ్యాల ఆధారంగా ఉద్యోగ అవకాశాలను పరిశీలించారు. కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ వూట్ల అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్, ఎస్‌ఆర్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ సమ్మయ్య, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ రాజిరెడ్డి, చొప్పరి వంశీ, విభాగాధిపతులు స్వాతి, ప్రభాకర్, లక్ష్మి, వంశీ, డాక్టర్ ఆరిఫ్, నరేందర్, విజయ్, వివిధ కంపెనీల హెచ్‌ఆర్ మేనేజర్లు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

నిరాశ్రయుడికి అండగా స్మైల్ షెల్టర్ హోమ్

వెంకట్ రెడ్డికి పునరావాసం

కుటుంబ సభ్యులకు అప్పగింత

గోదావరిఖని, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :



నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తూ ఆపన్నులకు అండగా నిలుస్తున్న రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ స్మైల్ ప్రాజెక్టు ఓ నిరాశ్రయున్ని తన ఇంటికి చేర్చింది.కుటుంబ సభ్యులకు దూరమై,ఆశ్రయం కోల్పోయి రోడ్లపై దీనస్థితిలో జీవిస్తున్న పుల్ల వెంకటరెడ్డిని చేరదీసి తిరిగి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చి మానవత్వాన్ని చాటుకుంది.వికారాబాద్ జిల్లా పరిగి సమీపంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన పుల్ల వెంకటరెడ్డి ఆర్థికంగా,సామాజికంగా స్థిరమైనప్పటికీ కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఇంటిని విడిచి రామగుండం ప్రాంతానికి చేరుకున్నారు.ఈ క్రమంలో ఆశ్రయంకోల్పోయి వీధులు,ఫుట్‌పాత్‌లపై తలదాచుకుంటూ భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.సరైన ఆహారం లేక నీరసించిన స్థితిలో ఉన్న వెంకటరెడ్డిని రామగుండం స్మైల్ షెల్టర్ హోమ్ సిబ్బంది గుర్తించారు.వెంటనే ఆయనను షెల్టర్ హోమ్‌కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ నిర్వహించారు.పరిశుభ్రత కోసం హైజీన్ కిట్ అందించడంతో పాటు పౌష్టికాహారం అందించి సురక్షితమైన ఆశ్రయం కల్పించారు.వెంకటరెడ్డికి తన ఊరు,పేరు తప్ప ఇతర వివరాలు తెలియకపోవడం,ఫోన్ నంబర్,ఆధార్ కార్డు వంటి గుర్తింపు పత్రాలు లేకపోవడంతో కుటుంబ సభ్యులను గుర్తించడం సవాలుగా మారింది.వెంకట్ రెడ్డి చెప్పిన వివరాల ఆధారంగా రామగుండం మున్సిపల్ అధికారులు విచారణ చేపట్టారు.పరిగి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు గుర్తించారు.వెంటనే పరిగి పోలీసులకు సమాచారం అందించగా పోలీస్ కానిస్టేబుల్ యాదోజి,వెంకటరెడ్డి అన్న కుమారులు సత్యనారాయణరెడ్డి, నరేంద్రరెడ్డిలతో కలిసి రామగుండంలోని స్మైల్ షెల్టర్ హోమ్‌కు చేరుకున్నారు. అక్కడ సురక్షితంగా ఉన్న వెంకటరెడ్డిని చూసి కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు.తన కుటుంబ సభ్యులు తనను వెతుక్కుంటూ వచ్చారని తెలుసుకున్న వెంకటరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులను ఆప్యాయంగా హత్తుకున్న తీరు అక్కడున్న వారిని కదిలించింది.వెంకటరెడ్డిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ పునఃకలయిక కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి,మెప్మా టీఎంసీ మౌనిక,సీఓ ఊర్మిళ,ఆర్పీ సులోచన,పరిగి పోలీస్ కానిస్టేబుల్ యాదోజి,స్మైల్ షెల్టర్ హోమ్ నిర్వాహకులు నూనె లతామోహన్,నూనె శరత్ మోహన్,సిబ్బంది చెలికాని రమేష్,కనక అంజయ్య,పొన్నం అనిత,వాణి పాల్గొన్నారు.

గుండెపోటు సంకేతాలను నిర్లక్ష్యం చేయొద్దు.

- ఛాతినొప్పి వస్తే గ్యాస్ అనుకుని తేలిగ్గా తీసుకోవద్దు

- సకాలంలో వైద్యం అందితే ప్రాణరక్షణ

- సిరిసిల్ల పోలీసు సిబ్బందికి మెగా హెల్త్‌టాక్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

గుండెపోటు లక్షణాలను ముందుగానే గుర్తించి అప్రమత్తమైతే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆర్.సతీశ్‌కుమార్ సూచించారు. ఛాతినొప్పి వచ్చినప్పుడు గ్యాస్ సమస్యగా భావించి నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరమని, గుండెపోటు అనుమానం కలిగితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వైద్య సహాయం పొందాలని తెలిపారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలో మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి మెగా హెల్త్‌టాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీశ్‌కుమార్ మాట్లాడుతూ.గుండెపోటు రావడానికి ప్రధాన కారణాలు, ముప్పు ఎక్కువగా ఉండే పరిస్థితులు, ముందుగా కనిపించే హెచ్చరిక సంకేతాలను వివరించారు. ఛాతిలో నొప్పి, బిగుతుగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అధిక చెమటలు, ఎడమ చేయి లేదా దవడకు నొప్పి వ్యాపించడం వంటి లక్షణాలను గుర్తించాలని సూచించారు. ప్రతి ఛాతినొప్పిని గ్యాస్ సమస్యగా భావించకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా బీపీ, మధుమేహం, కొలెస్ట్రాల్ ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. గుండెపోటు వచ్చినప్పుడు ఇంటి చిట్కాలు పాటిస్తూ, తెలిసినవారికి ఫోన్లు చేస్తూ సమయాన్ని వృథా చేయకుండా వెంటనే అత్యవసర వైద్యం అందించాలని సూచించారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, సమతుల ఆహారం తీసుకోవడం, ఆహార నియమాలు పాటించడం, వ్యాయామం చేయడం, పొగతాగడం మానేయడం ద్వారా గుండెజబ్బుల ముప్పును తగ్గించుకోవచ్చని వివరించారు. పోలీసు విధుల్లో నిరంతరం ఒత్తిడికి గురయ్యే సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే, ఆర్ఐ సురేష్ మోడెం, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, కొత్తపల్లి శ్రీనివాస్, విద్యాసాగర్, సిబ్బంది పాల్గొన్నారు.



బావుసాయిపేట గ్రామపంచాయతీ సమావేశంలో ఘర్షణ.. ఇద్దరిపై కేసు నమోదు

సర్పంచ్ భర్త, ఉపసర్పంచ్ మధ్య వాగ్వాదం.. తోపులాటపై పోలీసుల దర్యాప్తు

కోనరావుపేట,నవంబర్. 21 (ప్రజాజ్యోతి)



కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామ పంచాయతీలో శనివారం నిర్వహించిన పాలకవర్గ సమావేశం సందర్భంగా వివాదం చోటుచేసుకుంది. గ్రామ సర్పంచ్ భర్త షేక్ ఫిరోజ్ పాషా, ఉపసర్పంచ్ తిక్కల నవీన్ మధ్య వాగ్వాదం జరిగి, అది తోపులాటకు దారితీసినట్లు కోనరావుపేట ఎస్సై బి రామ్మోహన్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం జరుగుతున్న సమయంలో సర్పంచ్ భర్త షేక్ ఫిరోజ్ పాషా, ఉపసర్పంచ్ తిక్కల నవీన్ మధ్య వివాదం తలెత్తింది. ఈ క్రమంలో ఇరువురి మధ్య తోపులాట జరిగినట్లు పేర్కొన్నారు. అనంతరం ఇరువురూ కోనరావుపేట పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పరస్పరం ఫిర్యాదులు సమర్పించారు.ఇరువురి ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై బి రామ్మోహన్ వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

ఆలూర్ గ్రామంలో ఆర్థిక సమ్మిళిత సంతృప్తి ప్రచార కార్యక్రమం

రాయికల్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

రాయికల్ మండలం ఆలూర్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు అల్లీపూర్ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సమ్మిళిత సంతృప్తి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాల గురించి బ్యాంకు అధికారులు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలలో చేరి ఆర్థిక భద్రత పొందాలని సూచించారు. ఖాతాదారులకు కేవైసీ నవీకరణ ,ఖాతాల పునరుద్ధరణ మరియు ఇతర విషయాలపై వివరించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ, సామాజిక భద్రతా పథకాలు ఆపద సమయంలో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని, ప్రతి ఒక్కరూ బ్యాంకు అందిస్తున్న బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదే విధంగా ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు కేవైసీ చేయించుకోవాలని, ఖాతాలు నడపని వారు ఖాతాలను పునరుద్ధరించు కోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో బ్యాంకు మేనేజర్ రాజేష్,సర్పంచ్ నల్లాల స్వామి ,మాజీ సర్పంచ్ రాంరెడ్డి , వార్డు సభ్యులు మరియు ఖాతాదారులు పాల్గొన్నారు.



గ్రామస్తులందరూ బీమా పథకాన్ని వినియోగించుకోవాలి”

ఇందిరా గాంధీ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఎట్టపు కనకయ్య.

గంగాధర, నవంబర్ 21/నవంబర్/2026: (ప్రజా జ్యోతి):

గంగాధర మండలం చర్లపల్లి (ఆర్) గ్రామస్తులందరూ ఇందిరా గాంధీ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఎట్టపు కనకయ్య పిలుపునిచ్చారు. శనివారం గ్రామంలో ఆయన ఈ పథకాన్ని ప్రారంభించి, ప్రజల సౌకర్యార్థం ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అనుకోని ఆపద సమయంలో కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంలో జీవిత బీమా పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరూ హెల్ప్ డెస్క్ ద్వారా వివరాలు తెలుసుకుని, ఈ పథకంలో చేరాలని సూచించారు.



రాజ్యాంగ దినోత్సవ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

రామగిరి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 26న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కదిరే కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాజ్యాంగ దినోత్సవ మహాసభను విజయవంతం చేయాలని బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి తగరం శంకర్‌లాల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంథని నియోజకవర్గం, రామగిరి మండలంలో మహాసభ పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌పై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడంతో పాటు రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. మహాసభకు దళిత, బహుజనులు, అంబేద్కర్‌వాదులు, కవులు, కళాకారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పూదరి సత్యనారాయణ గౌడ్, గాజుల ప్రసాద్, బొంకూరి పోశం, తుమ్మల అశోక్, ఆసం తిరుపతి, గద్దల శంకర్, బూస కనకయ్య, ప్రశాంత్, కాట అనిల్ తదితరులు పాల్గొన్నారు.



సీపీఆర్ పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

గోదావరిఖని, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :

అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు హృదయ-శ్వాస పునరుద్ధరణ (సి పి ఆర్)పై ప్రతి ఒక్కరి కి ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.రాష్ట్రంలోనే తొలిసారిగా వైద్య విద్యార్థులు,పోలీసు సిబ్బందితోపాటు సుమారు 1000 మంది విద్యార్థులకు గోదావరిఖని సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్)లో డాక్టర్ శివరంజని సంతోష్ సీపీఆర్ పై సులువుగా అర్థమయ్యేలా శిక్షణా ఇచ్చారు.గుడ్ విల్ ఫౌండేషన్ తెలంగాణ సహకారంతో నిర్వహించిన సిపిఆర్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రమాదాలు,ఆకస్మిక గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో బాధితుడికి వైద్య సహాయం అందేలోపు సీపీఆర్ చేయడం ఎంతో కీలకమని తెలిపారు.సరైన సమయంలో సరైన పద్ధతిలో సీపీఆర్ అందిస్తే ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు .సీపీఆర్ శిక్షణను కేవలం తమపని ప్రదేశంలోనే కాకుండా,బయట కూడా అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.సీపీఆర్ చేసే విధానాన్ని ప్రతి ఒక్కరూ పూర్తిగా నేర్చుకోవడంతో పాటు,అవసరమైన సమయంలో ధైర్యంగా



స్పందించాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో తొలి స్పందన చాలా ముఖ్యమని,వైద్య సహాయం అందేలోపు సీపీఆర్ అందించడం ద్వారా ఒక ప్రాణాన్ని నిలబెట్టే అవకాశం ఉంటుందని సీపీ తెలిపారు.ప్రతి ఒక్కరూ సీపీఆర్పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.అనంతరం విద్యార్థులు,పోలీస్ సిబ్బందికి సీపీఆర్ ప్రాథమిక విధానాలను వివరించి,డమ్మీపై ప్రాక్టికల్ డెమో నిర్వహించారు.విద్యార్థులు,పోలీస్ సిబ్బందితో కలిసి సీపీ స్వయంగా సీపీఆర్ చేస్తూ శిక్షణలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,డాక్టర్ దయాల్ సింగ్,డాక్టర్ హిమబిందు, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ లింగమూర్తి,ఆర్ఐ శేఖర్,ఎస్ఐలు మనోహర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ముత్తారం గ్రామంలో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం

ఎల్‌నినో పరిస్థితుల్లో ఆయిల్‌పామ్ సాగులో నీటి, పోషక యాజమాన్యం అత్యంత కీలకం

-- జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యాంప్రసాద్

ముత్తారం నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

మండలంలోని ముత్తారం గ్రామంలో ఎలినినో ప్రభావం ఆయిల్ ఫామ్ సాగు పై పంటల మార్పిడి పై రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యాంప్రసాద్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆయిల్‌పామ్ సాగు ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్ తోటల్లో సమర్థవంతమైన నీటి యాజమాన్యం, సమతుల్య పోషకాల వినియోగం ద్వారా పుష్పాల అభివృద్ధి, గెలల ఏర్పాటు, అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.అలాగే ఆయిల్‌పామ్ సాగులో రైతులకు అవసరమైన స్లాషర్లు, స్ప్రెడర్లు, మినీ ట్రాక్టర్లు వంటి వ్యవసాయ యంత్ర పరికరాలతో పాటు బిందు సేద్య పరికరాలపై ఉద్యానవన శాఖ ద్వారా రాయితీలు అందిస్తున్నట్లు వివరించారు.ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటగా కోకో సాగు చేపట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని, కోకో సాగుకు కూడా ఉద్యానవన శాఖ ద్వారా రాయితీ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి కిల్లా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకట రమేష్ గారు మాట్లాడుతూ వాతావరణానికి అనుకూలంగా పంట మార్పిడి చేయాలని ఒకే రకం పంట కాకుండా విభిన్నమైన పంటలు పండించాలని రసాయన ఎరువుల వాడకం తగ్గించి భూసారాన్ని పెంపొందించలి మరియు చీడ , పీడ లూ రైతులు కృషి చేయాలని



తెలియజేశారు. ఉద్యాన శాస్త్రవేత్త డాక్టరు భాస్కరరావు మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగులో ఎరువుల యాజమాన్యం, సమతుల్య పోషకాల వినియోగం, మొక్కల ఆరోగ్యకరమైన పెరుగుదల, అధిక దిగుబడుల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు సాంకేతిక అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఉద్యానవన అధికారి జ్యోతి, ఉద్యానవన విస్తరణ అధికారి రాజశేఖర్, వ్యవసాయ శాఖ అధికారి అనూష, విస్తరణ అధికారి మనీషా ఆయిల్‌పామ్ క్షేత్రస్థాయి సిబ్బంది మరియు ముత్తారం గ్రామ సర్పంచ్ రవీందర్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, జగన్ మోహన్ రావు రైతులు పాల్గొన్నారు.

ధర్మారానికి సంక్షేమ వరాలు.. 690 కొత్త పింఛన్లు, 648 ఇందిరమ్మ ఇళ్లు

ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి

ధర్మారం, నవంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్):

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందజేస్తామని, కొత్త పింఛన్ల మంజూరు ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వానిదేనని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల ప్రొసీడింగ్‌లు, కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు. పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హులకు రేషన్ కార్డుల పంపిణీతో పాటు సన్నబియ్యం అందిస్తున్నామని వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో నాలుగు గ్యారంటీలను అమలు చేశామని, మిగిలిన హామీలను కూడా అమలు చేస్తామని పేర్కొన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదలకు అండగా నిలవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త చేయూత పింఛన్లను మంజూరు చేశారని మంత్రి తెలిపారు. ధర్మారం మండలానికి కొత్తగా 690 చేయూత పింఛన్లు మంజూరైనట్లు వెల్లడించారు. మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి పింఛన్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ధర్మారం మండలానికి 648 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు.2006 నుంచి ధర్మారం మండల ప్రజలు తనకు అండగా నిలుస్తున్నారని గుర్తు చేసుకున్నారు. మండల కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయడంతో పాటు మేడారం గ్రామంలో క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని ప్రకటించారు.గత ప్రభుత్వ హయాంలో అధికారంలో ఉన్న నాయకులు చామనపల్లి గ్రామ సమస్యలను పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. చామనపల్లి గ్రామాన్ని 100 శాతం ముంపు గ్రామంగా గుర్తించి, నిర్వాసితులకు రూ.350 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వం జీవో విడుదల చేసిందని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ధర్మారం మండలంలోని 32 మహిళా సంఘాలకు మహిళా సంఘ భవనాలు మంజూరు చేసినట్లు మంత్రి ప్రకటించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వేముల మల్లేశం, ఏ డి ఆర్ డి ఓ ఎం.వెంకటరమణ, తహసిల్దార్ దురిశెట్టి శ్రీనివాస్,ఎంపీడీవో వి. సుమలత,డిసిసిబి ప్రధాన కార్యదర్శి గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,కార్యదర్శి కొత్త నరసింహులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లావుడియా రుప్లా నాయక్,స్థానిక సర్పంచ్ దాగేటి రాజేశ్వరి, సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కొడారి హనుమయ్య,ధర్మపురి నియోజక వర్గ యూత్ ఇంచార్జి అశోద అజయ్,యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి, పార్టీ నాయకులు దాగేటి ఉదయ్, పట్టణ అధ్యక్షులు తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి ఓరెమ్ చిరంజీవి,పాలకుర్తి రాజేశం గౌడ్, కాడే సూర్యనారాయణ, మాజీ డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కటికేనపల్లిలో చిరుధాన్యాల సాగుపై రైతులకు శిక్షణ

ధర్మారం, నవంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్):

తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (టిఆర్ వికె) పెద్దపల్లి, భారతీయ చిరుధాన్యాల సంస్థ ఆధ్వర్యంలో శనివారం కటికేనపల్లి రైతువేదికలో రైతులకు చిరుధాన్యాల సాగుపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ వికె శాస్త్రవేత్త, సమన్వయకర్త డాక్టర్ సంపత్ చిరుధాన్యాల ప్రాముఖ్యత, వాటి సాగు విధానాల గురించి రైతులకు వివరించారు. చిరుధాన్యాల సాగుతో కలిగే ప్రయోజనాలు, సాగులో పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. అనంతరం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా రైతులకు జొన్న విత్తనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కటికేనపల్లి గ్రామ సర్పంచ్ చేపూరి లచ్చయ్య ఉపసర్పంచ్,పార్టీ మండల అధ్యక్షులు రూప్లా నాయక్ ,వ్యవసాయ విస్తరణ అధికారి రైతులు పాల్గొన్నారు.



వీణవంక లో అక్రమ ఇసుక దందా.. తగ్గని ఎస్ఐ ఆవుల తిరుపతి నిఘా

డ్రైవర్లు ఇద్దరు, యజమానిపై కేసు నమోదు

వీణవంక, నవంబర్ 21(ప్రజాజ్యోతి)

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను వీణవంక పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్లతో పాటు ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామ పరిధిలోని వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలించి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో శనివారం (నవంబర్ 21) తెల్లవారుజామున 5:30 గంటల సమయంలో చల్లూరు గ్రామంలోని రైతు వేదిక వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఇసుకతో వెళ్తున్న రెండు ట్రాక్టర్లను గుర్తించి తనిఖీ చేయగా, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించారు.దీంతో ట్రాక్టర్ డ్రైవర్లు కొత్తపల్లి నరేష్, గుమ్మడి అఖిల్‌తో పాటు ట్రాక్టర్ యజమాని కొత్తపల్లి సురేష్‌పై కేసు నమోదు చేశారు. రెండు స్వరాజ్ ట్రాక్టర్లతో పాటు వాటి ట్రాలీలను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులు, వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి చట్టపరమైన చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



బెజ్జంకి శ్రీకాంత్‌కు న్యాయవాదుల ఘన సన్మానం

కొత్తపల్లి / నవంబర్ 21, (ప్రజా జ్యోతి)

తెలంగాణ స్టేట్ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన న్యాయవాది శ్రీ బెజ్జంకి శ్రీకాంత్‌ను కరీంనగర్ న్యాయవాదులు ఘనంగా సన్మానించి, హృదయపూర్వక అభినందనలు తెలిపారు.శ్రీకాంత్ ప్రస్తుతం కరీంనగర్ బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా, అడ్వకేట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ జనరల్ సెక్రటరీగా, హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ, శ్రీకాంత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నిక కావడం సంతోషకరమని అన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి, న్యాయవాద వృత్తికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పనస రాజేందర్ కుమార్, గుండెవేని రవీందర్ యాదవ్, దయ్యాల ఓం ప్రసాద్, గుగులోతు బలరాం నాయక్, మాతంగి సురేష్, మునిగంటి శివ, తంగేళ్లపల్లి శివరాం, పున్నం జలంధర్ గౌడ్, శ్రీరామోజు నాగేశ్వర్, బట్టు రాజేందర్, నక్క రవి తేజ తదితరులు పాల్గొన్నారు.



ఉప సర్పంచ్ లు ,వార్డు సభ్యుల డిసెంబర్ 27 భారీ బహిరంగ సభ ను జయప్రదం చేయండి

వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్

కొత్తపల్లి /నవంబర్ 21 ,(ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలో ఉప సర్పంచ్ సభ్యుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉప సర్పంచ్ ల ఫోరం వార్డు సభ్యుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభ డిసెంబర్ 27 ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో అనేక రాష్ట్రాలలో ఉపసర్పంచ్ సభ్యులకు గౌరవ వేతనం అమలు చేస్తున్నారని కానీ తెలంగాణ రాష్ట్రంలో అమలు పరచడం లేదు అని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గౌరవ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో హెల్త్ కార్డులు జీవిత బీమా శిలాపలకాలలో పేర్లను వచ్చేటట్లు ప్రభుత్వం ప్రత్యేక జీవోను తీసుకురావాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ ఆధ్వర్యంలో బహిరంగ సభ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఈ సభ కార్యక్రమం కు ప్రతి ఒక్క వార్డు సభ్యులు వచ్చి ఈ సభను జయప్రదం చేయాలని ఇది మన యొక్క అందరి బాధ్యత అని అన్నారు. మన ఆత్మగౌరవం మన హక్కుల కోసం మన సమస్యల కోసం జరుగుతున్న మహోన్నత పోరాటం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ రాష్ట్ర సలహాదారు గంగాధర వెంకటరమణ, రాష్ట్ర కోశాధికారి బత్తిని అనిల్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ఉమెత్తుల రాజశేఖర్ రెడ్డి, నాయకులు మహేందర్ రాజు రమేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు ఫామ్ పాండ్‌పై అవగాహన

గ్రామ ప్రజలకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం వివరాలు

తిమ్మాపూర్, నవంబర్ 21

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో రైతులకు ఉపయోగపడే ఫామ్ పాండ్ నిర్మాణం, దాని ప్రయోజనాలపై గ్రామంలోని మదన కరుణాకర్ వ్యవసాయ పొలం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫామ్ పాండ్ ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకొని వ్యవసాయ అవసరాలకు వినియోగించుకోవడం, నీటి వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం, రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడే విధానం గురించి వివరించడం జరిగింది.అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకం గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ, గ్రామ సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ స్వయంగా ఆన్లైన్ నమోదు ప్రక్రియను నిర్వహించి, పథకం యొక్క ప్రయోజనాలు, నమోదు విధానం గురించి ప్రజలకు వివరించడం జరిగింది. అర్హులైన గ్రామ ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూడిద కిషోర్, పంచాయతీ కార్యదర్శి జైపాల్ రెడ్డి,వార్డు సభ్యులు దరిపల్లి రమ్యశ్రీ, సంధి లక్ష్మి, సుదగోని అనూష తదితరులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



సత్యసాయి మందిరంలోమహా నైవేద్య సమర్పణ. ....

ఎల్లారెడ్డిపేట నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోభగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బొప్పాపూర్ శ్రీ సత్యసాయి మందిరంలో మహిళా విభాగం ఆధ్వర్యంలో స్వామివారికి మహా నైవేద్యాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం ఓంకారం, సుప్రభాతం, ప్రభాత పతాకావిష్కరణ, నగర సంకీర్తన కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం సాయంత్రం ప్రత్యేక భజనలు, సాయి గాయత్రి పారాయణం నిర్వహించి, స్వామివారికి మహా నైవేద్యాలు సమర్పించి భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థ భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సేవలో తరించారు.



వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

మాదకద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాల కట్టడిపై ప్రత్యేక దృష్టి సారించాలి

వేములవాడ,నవంబర్,21:ప్రజాజ్యోతి.

శనివారం రోజున జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, సిబ్బంది పనితీరు , శాంతి భద్రతలకి తీసుకున్నా చర్యలపై అధికారులతో సమీక్షించారు.ఈసందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న సీసీటీఎన్ఎస్ (సీ సీ టీ ఎన్ ఎస్) వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, రహదారి భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.పెండింగ్‌లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ (యూ ఐ) కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని,ప్రతి కేసు దర్యాప్తు పురోగతిని నిరంతరం సమీక్షించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో



మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ సూచించారు.వివిధ ప్రాంతాల నుంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన ప్రణాళికతో విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ వీరప్రసాద్ సిబ్బంది ఉన్నారు.

పేదల వైద్య ఖర్చులకు భరోసా.. 40 మందికి రూ.20 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపిన రూరల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోయినేని కరుణాకర్

వేములవాడ,నవంబర్,21: ప్రజాజ్యోతి.

వేములవాడ మండలంలో 40 మంది లబ్ధిదారులకు రూ.20 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేయించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోయినేని కరుణాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ.. ఆసుపత్రి ఖర్చులతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో ఊరటనిస్తాయని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ఆది శ్రీనివాస్ అభివృద్ధి పనులతో పాటు ప్రజారోగ్యం, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.పేదల సంక్షేమం కోసం సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ, ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.



గో విజ్ఞాన పరీక్షల్లో ఇటిక్యాల విద్యార్థినుల ప్రతిభ... రాష్ట్రస్థాయిలో ముగ్గురికి, జిల్లా స్థాయిలో 13 మందికి ప్రశంసా పత్రాలు...

గోమాత విశిష్టతను, గో ఆధారిత వ్యవసాయం ప్రాధాన్యతను విద్యార్థులు తెలుసుకోవాలి ...

సర్పంచ్ నీరటి శ్రీనివాస్

రాయికల్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

రాయికల్ మండలం ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గో విజ్ఞాన పరీక్షల్లో ప్రతిభ చాటి పాఠశాలకు, గ్రామానికి గుర్తింపు తీసుకొచ్చారు. ఈ నెల 5న నిర్వహించిన జిల్లా స్థాయి పరీక్షల్లో 13 మంది విద్యార్థులు ప్రశంసా పత్రాలు పొందగా, వారిలో ముగ్గురు విద్యార్థినులు రాష్ట్రస్థాయికి ఎంపికై, ఈ నెల 15న నిర్వహించిన రాష్ట్రస్థాయి పరీక్షల్లోనూ ప్రశంసా పత్రాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిలో గోమాతకు విశిష్ట స్థానం ఉందని, గోవును సకలదేవతల స్వరూపంగా ఆరాధిస్తామని, గో ఆధారిత వ్యవసాయం ప్రకృతి పరిరక్షణకు, భూసార పెంపునకు దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులు గోమాత ప్రాముఖ్యత, సనాతన సంప్రదాయాలు, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్రస్థాయిలో ప్రశంసా పత్రాలు పొందిన ముగ్గురు విద్యార్థినులతో పాటు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన 13 మంది విద్యార్థులకు సర్పంచ్ నీరటి శ్రీనివాస్, జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, వార్డు సభ్యులు నిగ భూమేశ్వర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యూపీటీఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, పీఆర్‌టీయూ రాష్ట్ర సహాధ్యక్షులు గాజెంగి రాజేశం, హన్మంతరావు, స్వర్ణలత, శ్రీలత, నీరజ, ముజాహిద్, రాజం తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా సామూహిక కార్తీక దీపోత్సవం

వేములవాడ,నవంబర్,21:ప్రజాజ్యోతి.

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమంలో భాగంగా, 11వ రోజు వేడుకలను ఆలయ ఈవో శ్రీమతి ఎల్ రమాదేవి గారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నవంబర్ 10వ తేదీ నుండి డిసెంబర్ 8వ తేదీ వరకు కొనసాగనున్న ఈ పవిత్ర కార్తీక మాస పర్వదినాల సందర్భంగా, ప్రతిరోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సుహాసినుల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహిక దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులు మరియు శ్రీ రాజరాజేశ్వరి సేవాసమితి సభ్యులకు ఆలయ అర్చకులు, అధికారులు పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు, వాయనంతో పాటు శ్రీ స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు నూగురి నరేందర్, సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ , ఆలయ ఉద్యోగులు, వేద పండితులు మరియు అర్చకులు పాల్గొన్నారు.



రామగిరిలో ఇందిరమ్మ బీమాకు విశేష స్పందన

రామగిరి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :



రామగిరి మండలంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం రిజిస్ట్రేషన్లు జోరుగా సాగుతున్నాయి. మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు గాను పెద్దంపేట మినహా మిగతా 14 గ్రామ పంచాయతీల్లో నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. శనివారం ఒక్కరోజే అన్ని గ్రామ పంచాయతీల్లో కలిపి 526 రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. ఇందులో బుధవారంపేట గ్రామ పంచాయతీలో అత్యధికంగా 116, రాజాపూర్‌లో 90, పన్నూరులో 76 రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. మిగతా గ్రామ పంచాయతీల్లోనూ నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. పథకం అమలు తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో శైలజారాణి శనివారం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న రిజిస్ట్రేషన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులైన కుటుంబాల వివరాలు నమోదు చేసే ప్రక్రియను అధికారులు, సిబ్బంది కొనసాగిస్తున్నారు.